వైభవంగా దుర్గామాత శోభాయాత్ర


బొట్టుగూడలో శోభాయాత్రలో అమ్మవారికి దీపాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు


నల్లగొండ పట్టణంలోని రాక్‌హిల్స్ కాలనీలో అమ్మవారి ఊరేగింపు


శ్రీనగర్ కాలనీలో అమ్మవారి శోభాయాత్రలో కోలాటం వేస్తున్న మహిళలు


నల్లగొండ పట్టణంలో అమ్మవారి ఊరేగింపు


నల్లగొండ పట్టణంలోని బ్రహ్మంగారి గుట్ట మీద ..


నల్లగొండ పట్టణంలోని పద్మావతి కాలనీలో..

చండూరు(గట్టుప్పల్): గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆదివారందుర్గాదేవి శోభాయాత్ర మార్కండేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు అవ్వారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కనకదుర్గాదేవి రథోత్సవం

చిట్యాల: మండలంలోని నేరడ, వెలిమినేడు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్రోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం రథోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయా గ్రామాల్లో మహిళలు కోలాటలు, భజనలతో పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ డప్పు చప్పుళ్లతో దుర్గామాత విగ్రహానికి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విగ్రహాల నిమజ్జనం నిర్వహించారు. ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భవాని మాలధారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో కనకదుర్గ అమ్మవారి శోభాయాత్ర ఆదివారం వైభవంగా నిర్వహించారు. కాలనీలోని మహిళల, చిన్నారుల కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అమ్మవారిని సన్నాయి మేళతాళాలతో ఊరిగింపుగా తీసుకెళ్లి స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.

కట్టంగూర్ : మండలంలోని మునుకుంట్ల గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గామాత విగ్రహాన్ని డప్పు చప్పుళ్లు, భజనలు, కోలాటాల మధ్య వీధుల్లో ఊరేగించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి శోభాయాత్రను భక్తులు వైభవంగా నిర్వహించారు.

నాంపల్లి : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం వాసవీమాత, దుర్గామాత ఊరేగింపు నిర్వహించారు. వీరమళ్ల శ్వేతానాగరాజు, లవయ్య, అల్లంపల్లి ఆనంద్, నర్సింహ, ఉప్పల సత్యనారాయణ, గౌరీ కిరణ్, శ్రవణ్‌కుమార్, యాదయ్య, కిరణ్, స్వాతి, తదితరులు ఉన్నారు.


బ్రహ్మంగారి గుట్టపై మొక్కులు చెల్లించుకుంటున్న మహిళ


నకిరేకల్ : డాక్టర్స్‌కాలనీలో అమ్మవారి శోభాయాత్ర


నాంపల్లి : ఊరేగింపు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


కట్టంగూర్ : మునుకుంట్లలో ..


చిట్యాల: శోభాయాత్రలో కోలాటం వేస్తున్న మహిళలు


గట్టుప్పల్ మండల కేంద్రంలో..


నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో గల ఆలయంలో..

క్లుప్తంగా

ఉర్సు పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్

రామగిరి (నల్లగొండ): లతీఫ్‌షా ఉల్లా ఖాద్రీ ఉర్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి నల్లగొండ పట్టణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నవీన్‌గౌడ్, ఇబ్రహీం, సయ్యద్ సమద్, ఇంతియాజ్ హుస్సేన్ చాన్‌బాయ్, జియా, సయ్యద్ ఇర్ఫాన్, ఇనందర్ ముతావలీ, సయ్యద్ సమీవుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లా ఖాద్రి, సల్మాన్ ఖాద్రి, సయ్యద్ ఉబేద్‌ఖాద్రి, తబరేజ్ ఖాద్రి పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సంతాపం

నల్లగొండ టౌన్: మానవ హక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు తీరనిది అన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత


నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామానికి చెందిన గౌతమి భర్త సుధాకర్ ఇటీవల మృతి చెందాడు. గౌతమి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆమెతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ముందుకు వచ్చారు. ఆమెతోపాటు చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో 2007–08 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు సేకరించిన రూ.35 వేల నగదును ఆదివారం గౌతమికి అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల శివకుమార్, బంధారపు నరేష్, శివ, కుమారస్వామి, ఏళ్ల మాధవి, కునూరు నర్మద, సాగర్ల అనిత, ధనమ్మ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చండూరు : మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో రేణుకా ఎల్లమ్మ దేవి ఆలయ నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన సుంకరి చంద్రశేఖర్ గౌడ్ ఆదివారం రూ.10,121 విరాళం అందజేశారు. కార్యక్రమంలో సుంకరి రాములు గౌడ్, సుంకరి లింగయ్య గౌడ్, కర్నాటి యాదయ్య గౌడ్, బోయపల్లి రాజు గౌడ్, తలారి ముత్తయ్య, ఇరిగి నరసింహ, ఇరిగి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఎంపీ పూజలు


పూజలు చేస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం దసరా పండుగ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఎంపీకి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ అర్రూరి శ్రీశైలం పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

మర్రిగూడ : క్రీడలు గ్రామాల మధ్య, యువకుల మధ్య ఐకమత్యాన్ని చాటుతాయని సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్‌యాదవ్ అన్నారు. దసరా సందర్భంగా శనివారం మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లిలో వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్‌కు సన్మానం

మర్రిగూడ : మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్‌ను ఆదివారం యాదవ సంఘం నాయకులు రాంరెడ్డిపల్లిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రైతులకు మద్దతు ధర అందేలా చూస్తానని అన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం


నగదు అందజేస్తున్న స్నేహితులు

మునుగోడు: మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన బైరోజు రాధిక భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. రాధిక కుటుంబాన్ని ఆదునేందుకు ఆమెతోపాటు పదోతరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం రూ.30వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వర్, అనిత, ముత్యాలు, లింగస్వామి, సత్యనారాయణ, జితేందర్, యాదగిరి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేదెప్పుడు !


శాలిగౌరారం మార్కెట్ యార్డుకు వచ్చిన ధాన్యం


శాలిగౌరారంలో వరిచేను కోస్తున్న యంత్రం

- శాలిగౌరారం మండలంలో ముమ్మరంగా వరికోతలు
- ఇంకా ప్రారంభం కాని కేంద్రాలు
- దళారులకు ధాన్యం అమ్ముకుంటున్న రైతులు

శాలిగౌరారం: వానాకాలం సీజన్ వరికోతలు మండలంలో ముమ్మరంగా జరుగుతున్నాయి. కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ నేటికీ మొదలు కాలేదు. దీంతో రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు మిల్లర్లకు అమ్ముకుంటున్నారు.

ప్రతిపాదనలు పంపిన అధికారులు

శాలిగౌరారం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం జిల్లా ఉన్నతాధికారులు సంబంధిత శాఖల మండల అధికారుల నుంచి ప్రతిపాదనలు కోరారు. కానీ నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరు మాత్రం జరుగలేదు. ఆయా కేంద్రాలకు గన్నీ సంచులు, రవాణాకు సంబంధించి లారీల ఏర్పాటుతోపాటు మిల్ ట్యాగింగ్(ధాన్యం మిల్లులకు కేటాయింపు) ప్రక్రియ జరగాల్సి ఉంది. ఇవన్నీ జరిగితేనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుంది.

17 కేంద్రాల మంజూరుకు ప్రతిపాదనలు

వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం ప్రస్తుత వానాకాలం సీజన్‌లో శాలిగౌరారం మండలంలో 19 వేల ఎకరాల్లో వరిపంట సాగు జరిగింది. ఈనేపథ్యంలో మండలం నుంచి ప్రస్తుత వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసేందుకు మండల అధికారులు 17 కేంద్రాల మంజూరుకు ప్రతిపాదనలు పంపారు. అందులో ఐకేపీ ఆధ్వర్యంలో రామాంజాపురం గ్రామం, గురుజాల, భైరవునిబండ, చిత్తలూరు, ఆకారం, ఎన్‌జీ కొత్తపల్లి, తుడిమిడి, తక్కెళ్ళపహాడ్, మనిమద్దె, పీఏసీఎస్(ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం) ఆధ్వర్యంలో శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం, అడ్లూరు, మాధారంకలాన్, ఊట్కూరు, పెర్కకొండారం, రైతు ఉత్పత్తిదారుల సంఘం(ఎఫ్‌పీఓ) ఆధ్వర్యంలో శాలి లింగోటం, పెర్కకొండారం గ్రామాలు ఉన్నాయి. ఉన్నతాధికారుల నుంచి అనుమతి లభిస్తే ఆయా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జరుగనుంది.

నష్టపోతున్న రైతులు

శాలిగౌరారం మండలంలో నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ఇప్పటికే వరికోతలు పూర్తి చేసిన రైతులు ధాన్యం ఆరబోసి నిల్వ చేయలేక మిల్లులకు, దళారులకు అమ్ముకుంటున్నారు. దీంతో రైతులు ప్రభుత్వ మద్దతు ధర అందక నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టి త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తమకు మద్దతు ధర అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

త్వరితగతిన ప్రారంభించాలి



ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తారనే భావనతో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం ఆరబోసి నిల్వ చేస్తున్నాం. వర్షాలు పడుతుండడంతో వరికోతలు కోసేందుకు, ధాన్యం ఆరబోసేందుకు ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మాకు మేలు చేయాలి.

-బట్ట వెంకన్న, రైతు, శాలిగౌరారం

అనుమతులు రావాల్సి ఉంది



ధాన్యం కొనుగోలుకు కేంద్రాల మంజూరుకు ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రావాల్సి ఉంది. అన్ని రకాల అనుమతులు రాగానే ధాన్యం కొనుగోళ్లు చేపడతాం. రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవద్దు. ప్రభుత్వం ఏర్పాటుచేసే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి.

-నిమ్మల ఆంజనేయులు, పీఏసీఎస్ సీఈఓ, శాలిగౌరారం

ఆనందోత్సాహాలతో దసరా వేడుకలు


నల్లగొండలోని ఆర్యసమాజ్‌లో ఖడ్గాన్ని అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్


నకిరేకల్ : పటేల్ నగర్‌లో శమీ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నల్లగొండలోని గాంధీ పార్కు ఆర్యవైశ్య భవన్‌లో..


శమీ పూజలో పాల్గొన్న చాడ కిషన్‌రెడ్డి


మునుగోడులో ..


నార్కట్‌పల్లి : ఎల్లారెడ్డిగూడెంలో..


తిప్పర్తి : ఎల్లమ్మగూడెంలో నృత్యం చేస్తున్న కళాకారులు


చిట్యాల: ఉరుమడ్ల శ్రీరామలింగేశ్వరాలయంలో..


కట్టంగూర్ : జమ్మిచెట్టు వద్ద పూజలు


పానగల్ రోడ్డులోని శంకరగోశాల వద్ద ..


నల్లగొండ పట్టణంలో పూజలో పాల్గొన్న భక్తులు


నల్లగొండ పట్టణంలోని రామాలయంలో..


నల్లగొండ పట్టణంలోని వీటీకాలనీలో..

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ


నల్లగొండ : దుస్తులు పంపిణీ చేస్తున్న నవీన్‌గౌడ్

నల్లగొండ: దసరా పండుగ సందర్భంగా శనివారం 30వ వార్డులో పని చేసే మున్సిపల్ కార్మికులు వార్డు కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్‌గౌడ్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


దుస్తులు అందిస్తున్న గుండెబోయిన వెంకటేశ్వర్లు

రామగిరి (నల్లగొండ): విజయదశమి సందర్భంగా 28వ వార్డులో మున్సిపల్ శానిటరీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండెబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజు, రాగిపని విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తరాల పరమేష్

నల్లగొండ: తెలంగాణ రాష్ట టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తరాల పరమేశ్ యాదవ్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి ఆదివారం నల్లగొండలోని సంఘం జిల్లా శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ప్రధాన కార్యదర్శిగా పరమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు నిమ్మనగోటి జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముప్పిడి మల్లయ్య, తంతెనపల్లి సైదులు, బి.సూర్యనారాయణ, సాయిబాబు, జలంధర్ రెడ్డి, జానకిరెడ్డి, అర్రూరి జానయ్య, ఎల్.నగేష్, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.